

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

విద్యకు తొలి ప్రాధాన్యత: నిమ్మల

4

టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మరో ముగ్గురు అరెస్ట్

4



# తొలి అడుగు పడింది

## విభజన సమస్యల పరిష్కారంపై సానుకూలం

## చర్చల ద్వారానే సాధించుకుందామని సీఎంల నిర్ణయం

- సమస్యలపై రెండు కమిటీల ఏర్పాటుకు నిర్ణయం
- మంత్రులతో ఒకటి, అధికారులతో మరోటి
- నిర్దిష్ట కాలవ్యవధిలో సమస్యల పరిష్కారం
- సామరస్య పూర్వకంగా చర్చలు

- వివరాలు 2 లో..



పారదర్శకత గురించి మీరు మాట్లాడటమా...

## బొత్స భలే జోకులేస్తున్నారని అచ్చెన్నాయుడు చురకలు

- వివరాలు 3 లో..

జగజ్జీవన్ రామ్‌కు

## ఘన నివాళులు

- అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన యోధుడు
- కొనియాడిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

5

### పొలిటికల్ పెన్‌కౌంటర్



రాష్ట్రంలో మునుపెన్నడూ లేని చెడు సంప్రదాయానికి చంద్రబాబు నాంది పలుకుతున్నారు. వెంటనే ఆపకపోతే భవిష్యత్తులో అదే తిప్పికొడుతుందని హితవు పలుకుతున్నా. చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలతోనే వాళ్లు నెగ్గారు. నాయకులుగా ఉన్న మనం ఇలాంటి దాడుల సంస్కృతిని ప్రోత్సహించే పరిస్థితి రాకూడదు.

చంద్రబాబు ముందునా
ఫ్యానుగాళ్ల ప్రగల్భాలు!
ఎవరెస్ట్‌ల కాళ్లకింద
ఎర్రదిబ్బ గంతులు!!

ఏడ్పుగొట్టు బతుకంతా
ఏడుపులే ఉండుగదా.. -
ఆ మాత్రం ఇంగితం
జలగన్నకు లేదు కదా!

లేదు లేదు నియంతకు
ఓటమిలో సంయమనం!
పిల్ల కాకి పలుకగలద
బాబుముందు హితవచనం!!

కురచేతిని అడ్డుపెట్టి
అభివృద్ధిని ఆపలేవు!
పాలనకు మోకాలొడ్డి
ప్రగతిదీపమార్పలేవు!!

-మహాదేవ

# కమిటీలతోనే పరిష్కార మార్గాలు

- రెండు వారాల్లో అధికారుల కమిటీ
- కమిటీలో ఇరు రాష్ట్రాల సీఎస్‌లు, ముగ్గురేసి అధికారులు
- అక్కడ పరిష్కారం కాని అంశాలు మంత్రుల కమిటీ ముందుకు
- చివరిగా సీఎంల పరిశీలనకు
- డ్రగ్స్ నియంత్రణకు రెండు రాష్ట్రాల అధికారులతో సమన్వయ కమిటీ
- తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి వెల్లడి
- ఇది తెలుగుజాతి హర్షించే రోజు: అనగాని



3

వ్యర్థాల శాస్త్రీయ వినియోగంతో

# పారిశుద్ధ సమస్య దూరం

- గ్రామాల్లో వ్యర్థాల నిర్వహణపై నిపుణులతో వర్క్‌షాప్ నిర్వహించాలి
- చెత్త నుండి సంపద సృష్టించే మార్గాలు పెంపొందించాలి
- అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన
- సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ ప్రదర్శన పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి

6

# అసత్యాల సాక్షిలో తప్పుడు రాతలు

చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తారన్న పీతల సుజాత

- పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లుగా నీలి పత్రిక రాతలు
- మాట తప్పడం, మడమ తిప్పటం జగన్ నైజం
- చంద్రబాబు మాట ఇస్తే కచ్చితంగా నెరవేరుస్తారు
- జగన్‌రెడ్డి మారకుంటే ప్రజలు మరింత ఛీ కొట్టడం ఖాయం

6

# విషంగక్కిన జగన్నాగు!

- జనం ఛీకొడుతున్నా అదే ఏడుపు
- విషపుత్రిక సాక్షిలో రోత రాతలు
- నిస్సిగ్గుగా అబద్ధాల ప్రచారం..
- అమలవుతోన్న హామీలపై అక్కసు
- డీఎస్సీపై నోరు కుట్టేసుకున్న జగన్
- కనీస మర్యాదను విస్మరిస్తోన్న వైనం
- ఓటమినుంచి పాఠాలు నేర్వని వైకాపా
- పగతో ప్రజా ప్రభుత్వంపై విమర్శలు

పనీ పాటా లేనివాడు పిల్లి తల గొరిగాడన్న తెలుగు సామెతకు ప్రత్యక్ష సాక్షి గా నిలుస్తున్నాడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. సార్వత్రిక ఎన్నికలలో ఛీకొట్టిన జనం, వైకాపాను 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం చేసినా-అ పార్టీలో ఆత్మ పరిశీలన ఆనవాలుకి కూడా కనిపించడం లేదు.ఓటమి పరాభవం తరువాత వారంపాటు రాష్ట్ర ప్రజలకు ముఖం చాటేసిన జగన్ - ఇప్పుడు జనంలోకి వచ్చి ప్రజా ప్రభుత్వంపై అదేపనిగా విషం చిమ్ముతున్నారు. అధికారంలోవున్న ఐదేళ్లూ అబద్ధాల పాలనకే ప్రాధాన్య మిచ్చిన జగన్‌రెడ్డి.. ఇప్పుడు విషపుత్రిక సాక్షిలో రోత రాతలకు తెగబడటం పార్టీ నాయకుడిగా స్థాయి దిగ జార్చుకోవడమే.



4

చైతన్యరథం



# విభజన సమస్యల చిక్కుముడిపై
# తొలి అడుగు పడింది

## చర్చల ద్వారానే పరిష్కరించుకుందామని సీఎంల నిర్ణయం

- సమస్యలపై రెండు కమిటీల ఏర్పాటుకు నిర్ణయం
- మంత్రులతో ఒకటి, అధికారులతో మరోటి
- నిర్దిష్ట కాలవ్యవధిలో సమస్యల పరిష్కారం
- సామరస్య పూర్వకంగా చర్చలు

హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యల పరిష్కారం దిశగా తొలి అడుగు పడింది. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి నిర్ణయించారు. విభజన సమస్యల పరిష్కారమే అజెండాగా హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో శనివారం దాదాపుగా రెండు గంటల పాటు జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో రెండు కమిటీలు వేసి సమస్యల పరిష్కారం దిశగా ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. శాఖలవారీగా చర్చల కోసం అధికారులతో మరో కమిటీ వేస్తారు. ఆ తరువాత ఇరు రాష్ట్రాల మంత్రులతో ఉపసంఘం వేయాలని నిర్ణయం తీసుకున్నారు. సుదీర్ఘ కాలం సాగదీయ కుండా నిర్దిష్ట కాలవ్యవధి పెట్టుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. సామరస్య పూర్వకంగా జరిగిన ఈ భేటీలో పది కీలక అంశాలపై ముఖ్యమంత్రులు చర్చించారు. సమస్యల పరిష్కారానికి మంత్రులతో ఒక కమిటీ, అధికారులతో మరో కమిటీ వేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా పరిష్కారాలు ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. అధికారుల సూచనలు తీసుకున్నారు. న్యాయపరమైన చిక్కులపై కూడా చర్చించారు. షెడ్యూల్ 10లోని అంశాలపైనే ప్రధానంగా చర్చ జరిగింది. నిర్ణీత వ్యవధిలో సమస్యలు పరిష్కరించుకోవాలనే ఏకాభిప్రాయానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చారు. రెండు రాష్ట్రాల మధ్య సామరస్యపూర్వకంగా చర్చ సాగింది. తొలిభేటీ లోనే అద్భుతాలు జరుగుతాయని ఎవరూ అనుకోలేదు. కానీ ఓ రూట్ మ్యాప్ ఏర్పడుతుందని మాత్రం భావించారు. అందుకు అనుగుణంగానే సమస్యల పరిష్కారం కోసం రెండు కమిటీలు వేయాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ఏదో జరిగిపోతుందని, దానిపై రచ్చ చేద్దామని చూసిన బీఆర్ఎస్ నేతలకు మాత్రం నిరాశే మిగిలింది. తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, బి.సి. జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఇతర అధికారులు హాజరయ్యారు.

### ప్రధానంగా చర్చించిన అంశాలివే..

- రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 9, 10లో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపకాలు
- విభజన చట్టంలో పేర్కొనని సంస్థల ఆస్తుల పంపకాలు
- ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు
- పెండింగ్ విద్యుత్తు బిల్లులు
- విదేశీ రుణ సాయంతో ఉమ్మడి రాష్ట్రంలో 15 ప్రాజెక్టులు నిర్మించారు. వాటి అప్పుల పంపకాలు
- ఉమ్మడి సంస్థలకు చేసిన ఖర్చుకు చెల్లింపులు
- హైదరాబాద్‌లో ఉన్న మూడు భవనాలు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించే అంశం
- లేబర్ సెస్ పంపకాలు
- ఉద్యోగుల విభజన అంశాలు

ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ సుహృద్భావపూర్వక వాతావరణంలో జరిగింది. తొలుత ప్రజాభవన్‌కు చేరుకున్న సీఎం చంద్రబాబుకు రేవంత్, భట్టి విక్రమార్క స్వాగతం పలికారు. రేవంత్ ఎలా ఉన్నావంటూ చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. కాళోజీ రచించిన 'నా గొడవ' పుస్తకాన్ని చంద్రబాబుకు బహూకరించారు. తిరుమల శ్రీవారి ప్రతిమను రేవంత్‌కు చంద్రబాబు బహూకరించారు. కొద్దిసేపు ఇద్దరు నేతలు మాట్లాడుకున్న తర్వాత సమావేశం ప్రారంభమైంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న విభజన అంశాలపై ప్రధానంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాలు కలిసి ముందుకు సాగేందుకు, ఉమ్మడిగా అభివృద్ధి సాధించేందుకు ఈ ఇద్దరు ముఖ్యనేతల సమావేశం వేదికైంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తెలంగాణతో ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు. హైదరాబాద్‌లో సమావేశమై రెండు సమస్యలను పరిష్కరించుకుందామని, సహకరించుకుంటూ ముందుకు సాగేందుకు ఈ భేటీ ఉపకరిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించడంతో ఇద్దరు నేతలు భేటీ అయ్యారు.











## చంద్రబాబుకు కాళోజీ - నా గొడవ పుస్తకం

### రేవంత్ రెడ్డికి వెంకటేశ్వరస్వామి పటం

- తెలుగు రాష్ట్రాల సీఎంల పరస్పర బహుమానాలు

హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శనివారం జరిగిన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరైన ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ రచయిత కాళోజీ నారాయణరావు రాసిన 'నా గొడవ' పుస్తకాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బహూకరించారు. అనంతరం శాలువతో సత్కరించారు. మరోవైపు, రేవంత్ రెడ్డికి చంద్రబాబు వెంకటేశ్వరస్వామి పటాన్ని బహూకరించారు.



# కమిటీలతోనే పరిష్కార మార్గాలు

- రెండు వారాల్లో అధికారుల కమిటీ
- కమిటీలో ఇరు రాష్ట్రాల సీఎస్‌లు, ముగ్గురేసి అధికారులు
- అక్కడ పరిష్కారం కాని అంశాలు మంత్రుల కమిటీ ముందుకు
- చివరిగా సీఎంల పరిశీలనకు
- డ్రగ్స్ నియంత్రణకు రెండు రాష్ట్రాల అధికారులతో సమన్వయ కమిటీ
- తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి వెల్లడి
- ఇది తెలుగుజాతి హర్షించే రోజు: అనగాని



హైదరాబాద్: విభజన చట్టంలోని అంశాల పరిష్కారానికి, రెండు తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ నియంత్రణ కోసం కమిటీలు వేయాలని తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో నిర్ణయించామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో శనివారం తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం ముగిసిన తర్వాత భేటీ వివరాలను భట్టి విక్రమార్క, ఏపీ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియాకు వెల్లడించారు. తొలుత భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అంశాలపై సమావేశంలో మాట్లాడుకున్నా మన్నారు. విభజన చట్టంలోని అనేక అంశాలపై లోతైన చర్చలు జరిగాయన్నారు. విభజన జరిగి పదేళ్లు దాటినా ఇరు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలనుకునే ఉద్దేశంతో సమావేశం ఏర్పాటుచేశామన్నారు. గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అంశాలకు మొదటి సమావేశంలోనే పరిష్కారాలు దొరుకుతాయని అనుకోలేదన్నారు. సమస్యలను పరిష్కరించుకునేందుకు ఏవిధంగా ముందుకెళ్లాలనే దానిపై ఈ సమావేశంలో చర్చించామన్నారు. ముఖ్యమంత్రుల భేటీలో రెండు విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ఇరు రాష్ట్రాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీ వేయాలని నిర్ణయించాం. ఇరు రాష్ట్రాల సీఎస్‌లు, రెండు రాష్ట్రాల నుంచి ముగ్గురేసి అధికారులతో రెండు వారాల్లోగా కమిటీ ఏర్పాటు చేస్తాం. వీరి స్థాయిలో పరిష్కారం కాని సమస్యలపై మంత్రులతో మరో కమిటీని వేయాలని తీర్మానించాం. అక్కడ కూడా పరిష్కారం కాని అంశాలుంటే ముఖ్యమంత్రుల స్థాయిలో పరిష్కార మార్గం కనుగొనాలని నిర్ణయించాం.

### డ్రగ్స్‌పై సమన్వయ కమిటీ

తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు, తెలుగు రాష్ట్రాల మధ్య డ్రగ్స్ రవాణాను నియంత్రించేందుకు సమన్వయంతో పనిచేసేందుకు ఓ కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటుచేయాలని సమావేశంలో నిర్ణయించామని భట్టివిక్రమార్క తెలిపారు. సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని ముందుకుపోతున్న ప్రక్రియలో రెండు రాష్ట్రాలు కలిసి పనిచేయాలని నిర్ణయించామన్నారు. అడిషనల్ డీజీ స్థాయిలో ఇద్దరు అధికారులతో సమన్వయ కమిటీ ఏర్పాటుచేస్తామన్నారు.

### తెలుగుజాతి హర్షించే రోజు: అనగాని

ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం జరిగిన రోజు తెలుగు జాతి హర్షించే రోజు అని వ్యాఖ్యానించారు. విభజన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సీఎంలు మందుకు రావడం శుభపరిణామమన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ఏపీలోనూ చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. తెలంగాణ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సహచర మంత్రులు పనిచేస్తున్నారన్నారు. నిరంతరం ఏపీ అభివృద్ధిని కాంక్షిస్తూ, అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు విభజనచట్టంలో అంశాలపై చర్చించేందుకు సమావేశమవుదామని రేవంత్ రెడ్డికి ఓ లేఖ రాశారని.. తెలంగాణ సీఎం సానుకూలంగా స్పందించి సమావేశం ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. విభజన సమస్యలపై చర్చించామని..అందరి సలహాలు తీసుకుని సమస్యల పరిష్కారానికి ఏ విధంగా ముందుకెళ్లాలనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చామన్నారు. ఏపీ అభివృద్ధి, ప్రజల సెంటిమెంట్‌ను పరిగణలోకి తీసుకుని ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా సమస్యలు పరిష్కరించుకోవాలని నిర్ణయించామన్నారు.

తెలంగాణ మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఏపీ మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, కందుల దుర్గేష్, తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

---

పారదర్శకత గురించి మీరు మాట్లాడటమా...

## బొత్స భలే జోకులేస్తున్నారని అచ్చెన్నాయుడు చురకలు



అమరావతి: తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంపై వైసీపీ నాయకుడు, మాజీమంత్రి బొత్స సత్యనారాహణ చేసిన వ్యాఖ్యలపై మంత్రి అచ్చెన్నాయుడు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బొత్స భలే జోకులేస్తున్నారు.. పారదర్శకత గురించి మీరు.. జగన్ మాట్లాడితే జనం నవ్విపోతారు.. వద్దులెండీ అని అచ్చెన్నాయుడు చురకలు వేశారు. అంతకు ముందు ఒక ట్వీట్ చేస్తూ.. ముఖ్యమంత్రుల సమావేశంపై తమకు కొన్ని అనుమానాలు ఉన్నాయని, పారదర్శకత కోసం సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలని డిమాండ్ చేశారు. దీనిని అచ్చెన్నాయుడు గట్టిగా తిప్పికొట్టారు. పారదర్శకతకు పాతరేసిందే మీరు.. మీ పార్టీ. ప్రెస్‌మీట్లు కూడా లైవ్ కాకుండా ఎడిట్ చేసి ఇవ్వాలని ఆదేశించే నాయకత్వంలో మీరు పనిచేస్తున్నారు.. దయచేసి పారదర్శకత.. వాస్తవాలు వంటి పెద్ద పెద్ద పదాలు మీరు వాడొద్దు.. కంగారు పడొద్దు..ఏపీ ప్రస్తుతం చాలా సురక్షితమైన చేతుల్లో ఉంది..ప్రజలకు అన్ని విషయాలు తెలుసు.. సమావేశమయ్యాక.. అన్నీ తెలుస్తాయని అచ్చెన్నాయుడు అన్నారు.

## ప్రజల ఆశలకు అనుగుణంగా చంద్రబాబు పాలన

- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు:ప్రజల ఆశలకు అనుగుణంగా చంద్రబాబు పాలన ఉంటుందని దేవ దాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. నెల్లూరులోని మంత్రి నారాయణ నివాసంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి శనివారం భేటీ అయ్యారు. జిల్లాలో సమస్యలు, అభివృద్ధిపై సుదీర్ఘ చర్చలు జరిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అపరిష్కృత సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధిపై అధికారులతో చర్చించి కలసి కట్టుగా పని చేస్తామని అన్నారు. పార్టీ బలోపేతానికి, జిల్లా అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల ఐక్యతతో కలసి కట్టుగా పనిచేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

### ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనం: సోమిరెడ్డి

ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. జిల్లాలో పోర్ట్, ఎయిర్ పోర్ట్ అర్ధాంతరంగా ఆగిపోయాయని చెప్పారు. జిల్లాలో సెజ్‌లు, పరిశ్రమలపై దృష్టి సారించే విషయంపై ఈ సమావేశంలో చర్చించుకున్నామని అన్నారు. జిల్లాలో శాశ్వత పట్టాల పేరుతో ల్యాండ్ స్కాం



జరిగిందన్నారు. జిల్లాలో రైతులకు న్యాయం చేసేందుకు, పరిశ్రమలు, పెట్టుబడులు రాబట్టేందుకు కలసికట్టుగా కృషి చేస్తామని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

చైతన్యరథం

# విషంగక్కిన జగన్నాగు!

- జనం ఛీకొడుతున్నా అదే ఏడుపు
- విషపుత్రిక సాక్షిలో రోత రాతలు
- నిస్సిగ్గుగా అబద్ధాల ప్రచారం..
- అమలవుతోన్న హామీలపై అక్కసు
- డిఎస్సీపై నోరు కుట్టేసుకున్న జగన్
- కనీస మర్యాదను విస్మరిస్తోన్న వైనం
- ఓటమినుంచి పాఠాలు నేర్వని వైకాపా
- పగతో ప్రజా ప్రభుత్వంపై విమర్శలు



అమరావతి (చైతన్యరథం): పనీ పాటా లేనివాడు పిల్లి తల గొరిగాడన్న తెలుగు సామెతకు ప్రత్యక్ష సాక్షిగా నిలుస్తున్నాడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. సార్వత్రిక ఎన్నికలలో ఛీకొట్టిన జనం, వైకాపాను 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం చేసినా-ఆ పార్టీలో ఆత్మ పరిశీలన ఆనవాలుకి కూడా కనిపించడం లేదు. ఓటమి పరాభవం తరువాత వారంపాటు రాష్ట్ర ప్రజలకు ముఖం చాటేసిన జగన్ - ఇప్పుడు జనంలోకి వచ్చి ప్రజా ప్రభుత్వంపై అదేపనిగా విషం చిమ్ముతున్నారు. అధికారంలోవున్న ఐదేళ్లూ అబద్ధాల పాలనకే ప్రాధాన్యమిచ్చిన జగన్‌రెడ్డి.. ఇప్పుడు విషపుత్రిక సాక్షిలో రోత రాతలకు తెగబడటం పార్టీ నాయకుడిగా స్థాయి దిగజార్చుకోవడమే. నిర్మాణాత్మక విమర్శకు ఏనాడూ తావివ్వని జగన్.. వచ్చి అబద్ధాల ప్రచారాలతో ప్రజల్లో నవ్వుల పాలవుతున్నారు. ప్రజా ప్రభుత్వం కుదురుకుని పక్షం రోజులు కాకముందే -ఎన్నికల హామీలు అమలు కావడం లేదంటూ విష ప్రచారానికి దిగడం జగన్‌కే చెల్లింది. పార్టీ ఓటమి ఖాయమని, సీఎం సీటు ఖాళీచేయక తప్పదని ముందే గ్రహించిన జగన్‌రెడ్డి.. అంతకుముందే రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారు. రాష్ట్రం నెత్తిన 13లక్షల రూపాయల అప్పుల కుంపటి పెట్టారు. ఇవి చాలదన్నట్టు రూ.రెండు లక్షల కోట్ల బిల్లులకూ బకాయి పెట్టింది జగన్ సర్కారు. అవ్వతాతలు, స్కూలు పిల్లలు, రైతులు, అక్కచెల్లెమ్మలు, ఉద్యోగులు.. ఇలా అన్నివర్గాల ఆకాంక్షలను కాలరాసిన జగన్, అస్మదీయులకు ఆగమేఘాలమీద బిల్లులు బట్వాడా చేయించడం ప్రజలు గ్రహించకపోలేదు. ఆర్థికంగా రాష్ట్రానికి కొన ఊపిరి కూడా తీసేసి వెళ్లిన జగన్.. కొత్త ప్రభుత్వం హామీలు అమలు చేయడం లేదంటూ నిస్సిగ్గు ప్రకటనలు చేయడం రాజకీయ వక్ర సంప్రదాయానికి పునాధులు వేయడమే.

## రాజకీయ మర్యాద విస్మరించిన జగన్

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పట్టాలెక్కిస్తున్న ముఖ్యమంత్రిపై పసలేని విమర్శలకు దిగడం జగన్ అక్కసుకు పరాకాష్ట. అమలవుతున్న సంక్షేమ హామీలు జగన్ వక్రదృష్టికి కనిపించడం లేదా? అంటూ రాష్ట్ర ప్రజలే నిలదీస్తున్నారు. ఎన్నికల ప్రచార ఘట్టంలో ఎన్ని సైద్ధాంతిక విమర్శలు గుప్పించినా, ఫలితాల తరువాత కూటమి నాయకుడు చంద్రబాబు ఒక్క విమర్శా చేసింది లేదు. పైగా -ప్రభుత్వం ఏర్పాటైన మరుక్షణమే ఎన్నికల విభేదాలకు స్వస్తిపలకాలని ప్రకటించి.. పాలకుడిగా, ప్రభుత్వాధినేతగా రాజకీయ మర్యాదను పాటించారు. ఓటమి అక్కసుతో వైకాపా మూకలు అధికారపార్టీ శ్రేణులపై విరుచుకుపడి దాడులకు దిగినా ప్రభుత్వాధినేత సంయమనం కోల్పోలేదు. చట్టం తన పని తాను చేసుకుపోవాలని ఆదేశించారే తప్ప, పగను ప్రదర్శించి ప్రతిష్టను దిగజార్చుకోలేదు. ఇందుకు విరుద్ధమైన ప్రవర్తనను ప్రదర్శిస్తూ.. ముఖ్యమంత్రిపై అర్థరహితం, అసత్యాలను ప్రచారం చేయడం జగన్ ద్వంద్వ వైఖరిని బహిర్గతం చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా భయానక వాతావరణం సృష్టించడానికే తెదేపా శ్రేణులు ఈ తరహా దాడులు చేస్తున్నాంటూ ఎదురుదాడికి దిగడం.. జగన్‌రెడ్డి నీచ రాజకీయాలను తేటతెల్లం చేస్తున్నాయి. ఒకవైపు దుష్ట సాంప్రదాయా నికి బీజాలు వేస్తూనే.. చంద్రబాబూ మీరు వేసే చెడు సాంప్రదాయ బీజం రేపు కార్యకర్తలకూ చుట్టుకొంటుందంటూ తాటాకుచప్పుళ్లు చేయడం జగనుకే చెల్లింది. 'ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరన్న విషయాన్ని గుర్తెరగండి. శిశుపాలుని పాపాలు మాదిరిగా పాపాలు పండుతున్నాయి. అధికారం మారిన రోజున మీరు చేస్తున్న చెడు సాంప్రదాయం మీకే చుట్టుకుంటుందం'టూ జగన్ చేస్తోన్న నీతి ప్రేలాపనలు రోతపుట్టించేవే. 'రాష్ట్ర వ్యాప్తంగా భయోందోళనలు సృష్టించే దుశ్చర్యలను ఆపాలి' అని,వివిధ కేసులలో తప్పించుకు తిరుగుతున్న ఆర్థిక నేరగాడు ప్రజా ప్రభుత్వాన్ని హెచ్చరించడం దెయ్యాలు వేదాలు వల్లించడమే!

## వాస్తవాలను జీర్ణించుకోలేక..

గత పాలకుడి ఐదేళ్ల ఏలుబడిలో రాష్ట్రం ఎంత ఛిద్రమైందో లెక్కలతో సహా బయటపెడతానని ఎన్నికల ప్రచార ఘట్టంలోనే ప్రకటించిన చంద్రబాబు.. అన్నట్టుగానే అధికారంలోకి వచ్చిన మరుక్షణం రాష్ట్రానికి సంభవించిన నష్టాలపై దృష్టిపెట్టారు. ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్రమెంతగా నష్టపోయిందో లెక్కలు సహా 'శ్వేతపత్రాల'తో ప్రజల్లో చర్చకు పెడుతున్నారు. ఇప్పటికే పోలవరం, అమరావతి ప్రాజెక్టులపై శ్వేత పత్రాలు విడుదల చేసిన చంద్రబాబు.. విద్యుత్ సహా మరో ఐదు ముఖ్య వ్యవస్థలపైనా శ్వేతపత్రాలు విడుదల చేయనున్నారు. దేశంలోనే దారుణ విధ్వంసక పాలన అందించిన జగన్‌రెడ్డి బాగోతం ప్రజలముందు బట్టబయలు చేస్తున్నారు. ఇదే జగన్‌రెడ్డి జీర్ణించుకోలేక పోతున్న విషయం. పైగా -ఐదేళ్ల విలువైన కాలాన్ని 'దేరా పాలన'కు పరిమితం చేసిన జగన్‌రెడ్డి.. ప్రజా ప్రభుత్వాధినేతగా చంద్రబాబు అనుక్షణం ప్రజలమధ్య ఉండటం కూడా జగన్‌కు కంటగింపైంది.

## అమలవుతోన్న హామీలపై అక్కసు

'ఆడబిడ్డ నిధి' కింద అర్హులైన మహిళలకు రూ.1500 ఇస్తామన్న చంద్రబాబు -హామీని తుంగలో తొక్కారంటూ విషపుత్రిక సాక్షిలో రోతరాతలు రాయడం.. జగన్ రాజకీయ దిగజారుడుతనమే. రాష్ట్రంలో రెండుకోట్ల మహిళా ఓటర్లున్నారని, వితంతు పింఛనుదారులను పక్కనపెడితే, 1.72 కోట్ల మంది ఆడబిడ్డలకు నిధి ఇవ్వకుండా దగా చేస్తున్నారన్న 'సాక్షి' రాతలను చూసి ప్రజలే నవ్వుతున్నారు. పాలనమీద, ప్రభుత్వ విధానాలమీద, అర్హులను గుర్తించడంపైనా.. జగన్‌కు ఏమైనా అవగాహన ఉందా? అన్నది ప్రజలు సంధిస్తోన్న ప్రశ్న. నిరుపేద జగన్ భార్య భారతి కూడా రాష్ట్రంలో ఓటరు కనుక -ఆమెకూ ఆడబిడ్డ నిధికింద రూ.1500 ఇచ్చి తీరాలన్న రీతినవుంది సాక్షి వాదన. పీఠమెక్కగానే మాటమేరకు ఐదు సంక్షేమ హామీలపై క్షణాల్లో సంతకాలు చేయడమే కాదు, అమలునూ ఆరంభించిన చంద్రబాబుపై విమర్శలు గుప్పించే నైతిక హక్కు జగన్‌కు ఉందా? వాలంటీర్ల ముసుగులోవున్న జగన్ పార్టీ సేవకులను పక్కనపెట్టి..గ్రామ సచివాలయ ఉద్యోగులతో అరపూటలో 65 లక్షల మందికి పింఛన్లు అందించిన చంద్రబాబుపై జగన్ బురదజల్లుడుని ఏమనాలి? చివరి రెండు నెలల పింఛను ఇవ్వడానికి అవ్వతాతలను ముప్పుతిప్పలు పెట్టి 60మంది ఉసురు తీసిన రాక్షస పాలకుడికి.. ప్రజా సంక్షేమం గురించి మాట్లాడే హక్కుంటుందా?

## డిఎస్సీపై జగన్ నోరువిప్పడే?

ఐదేళ్ల పాలనలో భ్రష్టుపట్టించిన విద్యా వ్యవస్థను కేవలం పక్షం రోజుల్లో ప్రక్షాళన చేసిన ప్రజా ప్రభుత్వం ఘనతపై జగన్ నోరు విప్పరెందుకు? ఐదేళ్ల పాలనా కాలంలో ఏనెలా ఫస్ట్ తారీఖున ఉద్యోగులకు జీతాలివ్వని జగన్.. ఆ పనిని ప్రజా ప్రభుత్వం నిర్వర్తిస్తే మాట పెగలదెందుకు? ఖజానా ఖాళీ చేసి వెళ్లిన వ్యక్తికి.. ఉద్యోగులకు ఫస్ట్ తారీఖునే జీతాలిచ్చిన చంద్రబాబును విమర్శించే స్థాయి ఉంటుందా? ఎన్నికల్లో మాటిచ్చి.. సీఎం బాధ్యతలు స్వీకరించగానే 16వేల పోస్టులతో డిఎస్సీ వేసిన చంద్రబాబుకి.. ఇదిగో అదిగో అంటూ డిఎస్సీ వేయకుండా ఐదేళ్లు డ్రామాకట్టిన జగనుకూ ఏమైనా సామీప్యముందా? గత ఎన్నికల మేనిఫెస్టోలో 740 హామీలిచ్చి 80 శాతం ఎగ్గొట్టిన జగన్.. ప్రజా ప్రభుత్వమిచ్చిన హామీలపై ప్రశ్నించడం సిగ్గుచేటు. సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల మాదిరి వేగంగా పరిగెత్తిస్తున్న ప్రజా ప్రభుత్వం ప్రతిష్టను ఓర్వలేక పోతున్న జగన్.. సాక్షి రోతరాతలతో విషజిమ్మడం ఆయన పతనానికి ఆయనే గోతులు తీసుకోవడంలాంటిది.

---

# టీడీపీ కార్యాలయంపై దాడి కేసు


## మరో ముగ్గురు అరెస్ట్



గుంటూరు: మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ఇప్పటికే ఈ కేసులో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా... తాజాగా మరో ముగ్గురిని మంగళగిరి గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు.. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అనుచరులుగా గుర్తించిన నిందితులు జింకా సత్యం, లంకా అబ్బి నాయుడు, తియ్యగూర గోపిరెడ్డిలను అరెస్టుచేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయినవారి సంఖ్య ఎనిమిదికి చేరింది. 2021 అక్టోబరు 19న టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ మూకలు దాడులకు పాల్పడ్డాయి. కార్యాలయం అద్దాలు పగలకొట్టి, కార్లు, ఫర్నిచర్ ధ్వంసం చేశారు. సిబ్బందిని కర్రలు, రాడ్లతో విచక్షణా రహితంగా కొట్టారు. దీనిపై బాధితులు పోలీసులను ఆశ్రయించగా..వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో కేసును నీరుగార్చారని టీడీపీ నేతలు ఆరోపించారు. తాజాగా ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కేసు విషయంలో పోలీసులు దూకుడు పెంచారు. నాలుగు బృందాలుగా ఏర్పడిన పోలీసులు.. నిందితుల వివరాలు సేకరించారు. పోలీసులు అరెస్టులు చేస్తుండడంతో దాడికి పాల్పడిన వైసీపీ నేతలు అజ్ఞాతంలోకి వెళ్లారు. నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

---

# విద్యకు తొలి ప్రాధాన్యత: నిమ్మల



పాలకొల్లు: ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శనివారం నాడు తాను చదివిన పూర్వ పాఠశాలను సందర్శించిన మంత్రి.. విద్యార్థులకు కిట్స్ అందజేశారు. అనంతరం నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. నాడు నేడు పథకం పేరుతో తాత్కాలిక రంగులు వేసి, హంగులు చేసి నిధులు దోపిడీ చేశారని మండిపడ్డారు. జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రంలో ఆరు లక్షల మంది విద్యార్థులు ప్రాథమిక విద్యకు దూరం అయ్యారన్నారు. విద్యతో పాటు ఎన్డీయే ప్రభుత్వం అందరికీ ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తుందని తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో రూ.12.50 లక్షల అప్పు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో రూ. 40 వేల కోట్ల దోపిడీ జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు గుప్పించారు.

## ఆరోగ్యరంగంలో సవాళ్లను అధిగమిస్తాం

**- మంత్రి సత్యకుమార్**

విజయవాడ: రోగులకు వైద్యసేవలందించి ప్రాణం నిలబెట్టే ఆసుపత్రులు నిజమైన దేవాలయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. విజయవాడ శివారు యనమకుదురులో శనివారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ



ఆసుపత్రి నిర్మాణానికి సహకరించిన వెలగపూడి ట్రస్ట్ దాతృత్వం వెలకట్టలేనిదన్నారు. వ్యవస్థను ప్రక్షాళన చేసి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధిస్తామని తెలిపారు. ఆరోగ్య రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తామని చెప్పారు. నీట్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. డయేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు దృష్టి సారించామని వివరించారు. గ్రామాల్లో కలుషిత నీటితో అతిసార కేసులు ప్రబలుతున్నాయన్నారు. పరీక్షలు నిర్వహిస్తే 240 చోట్ల కలుషిత నీరు కారణమని తేలిందని స్పష్టం చేశారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## రాష్ట్రంలో ప్రజాపాలన మొదలయింది

**- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు**

విశాఖపట్నం: కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో ప్రజలు ఎంచుకున్న ప్రజా పరిపాలన మొదలైందని విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి ఊరేగింపుగా శనివారం రోడ్డు మార్గాన విజయనగరం వెళ్లగా



టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర ప్రయోజనాల కోసం చర్చలు జరిపారన్నారు. ఐదు కోట్ల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రానికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని కేంద్రాన్ని కోరారని చెప్పారు. తనను రెండు లక్షల 50 వేల మెజార్టీతో ఎంపీగా గెలిపించిన ప్రజలకు ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. ఉత్తరాంధ్ర నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు, ఎంపీలంతా కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని వివరించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీ సూచనల మేరకు రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తామని అప్పలనాయుడు తెలిపారు.

## ఆకట్టుకుంటున్న 100 అడుగుల ధోనీ కటౌట్

నందిగామ: ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలంలో జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ కటౌట్ విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆదివారం ధోనీ




పుట్టినరోజు సందర్భంగా అంబారుపేట వద్ద హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి పక్కన ధోనీ 100 అడుగుల కటౌటును అభిమానులు ఏర్పాటు చేశారు. నేషనల్ హైవే పక్కనే దీనిని ఏర్పాటు చేయటంతో చూపరులను ఆకట్టుకుంటోంది. ప్రతి సంవత్సరం ఇక్కడ ధోనీ కటౌటును ఏర్పాటు చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. గత ఏడాది 77 అడుగుల ఎత్తుతో పెట్టగా.. ఈ సారి 100 అడుగుల కటౌటును ఏర్పాటు చేసినట్లు ఫ్యాన్స్ అధ్యక్షుడు పగిడిపల్లి సిద్ధు తెలిపారు.

# జగజ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

- అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన యోధుడు
- కొనియాడిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్





అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 38వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... హరిత విప్లవంలో, వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో జగ్జీవన్‌రామ్ అందించిన సహకారం అనితర సాధ్యం అన్నారు. సామాజిక సమానత్వంపై ప్రజలను చైతన్య పరిచేందుకు మహాసభలకు పునాది వేసి ఎన్నో ఉద్యమాలు నడిపారు. ప్రజల కోసం ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు జగజ్జీవన్ రామ్. వెనుకబడిన, అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషిచేసిన అవిశ్రాంత శ్రామికుడుగా చరిత్రలో నిలిచిపోయారు.మచ్చలేని నిస్వార్థ నాయకునిగా నిలిచిపోయిన జగజ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏఎస్ రామకృష్ణ, విజయ్‌కుమార్, బోండా జగన్నాథం, అఖిల్, రాజశేఖర్, షేక్ లాల్ వజీర్, హసన్ భాషా, సైదావలి, తదితరులు పాల్గొన్నారు.

# కొడాలి నాని, వాసుదేవరెడ్డిపై కేసు



గుడివాడ: ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కొడాలి నానిపై గుడివాడ-2 టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. తన తల్లి మరణానికి కారణమయ్యారంటూ గుడివాడ ఆటోనగర్ వాసి దుగ్గిరాల ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని,కృష్ణా జిల్లా పూర్వ జేసీ మాధవిలతారెడ్డిలపై కేసు నమోదయింది.

ఈ సందర్భంగా ఫిర్యాదిదారుడు దుగ్గిరాల ప్రభాకర్ మాట్లాడుతూ.. 2011లో పబ్లిక్ టెండర్ ద్వారా తన తల్లి సీతామహాలక్ష్మి పేరుపై తాము ఏపీ బేవరెజెస్ లిక్కర్ గోడౌన్ లైసెన్స్ పొందామన్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే... పద్మారెడ్డి అనే వ్యక్తికి లబ్ధి చేకూర్చేందుకు అప్పటి బేవరెజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, జేసీ మాధవిలతారెడ్డి, ఎమ్మెల్యే కొడాలి నాని సహకారంతో ప్రయత్నించారన్నారు. కొడాలి నాని అనుచరులు తమపై బెదిరింపులకు దిగారని చెప్పు కొచ్చారు. తమ గోడౌన్‌లో ఉన్న లిక్కర్ కేసులను పగలగొట్టి తగలబెట్టారని... ఈ విషయంపై అప్పుడే పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఇదేం అన్యాయమని తనతల్లి సీతా మహాలక్ష్మి, వాసుదేవరెడ్డితో ఫోన్లో మాట్లాడగా ఆయన పచ్చి బూతులు తిట్టారన్నారు. ఈ వ్యవహారంపై జేసీ మాధవిలతారెడ్డికి ఫిర్యాదు చేసినా... ఆమె కూడా దుర్భషలాడారని ఆయన తెలిపారు. ఈ విషయం జరిగిన కొద్ది రోజులకే మనస్థాపంతో తన తల్లి మరణించిందన్నారు. తమపైనే ఫిర్యాదు చేస్తావా అంటూ అప్పట్లో కొడాలి నాని అనుచరులు కొందరు తనకు ఫోన్లు చేసి బెదిరించారని అన్నారు. తనకు జరిగిన అన్యాయంపై చర్యలు తీసుకోవాలని తాజాగా శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. ఫిర్యాదు చేసిన తర్వాత వైసీపీ నేతల పేర్లు ఎందుకు పెట్టావంటూ రాత్రంతా కొందరు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారన్నారు. వారి బెదిరింపులతో తనకు ప్రాణ భయం పట్టుకుందన్నారు. తనకు రక్షణ కల్పించాల్సిందిగా సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేష్‌లకు లేఖ రాయనున్నట్లు ప్రభాకర్ వెల్లడించారు.

## ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



విజయనగరం: గత ఐదేళ్లలో నైపుణ్య శిక్షణపరంగా రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరంలోని టీటీడీసీ శిక్షణా కేంద్రం, జిల్లా సమాఖ్య కార్యకలాపాలను ఆయన శనివారం పరిశీలించారు. యువతీయువకులు ఉద్యోగాలు పొందిన తీరు, ఉపాధి అవకాశాలు కల్పించిన సంస్థల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఐదేళ్లు ఇంజినీరింగ్ కళాశాలల్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను పూర్తిగా నిలిపివేశారన్నారు. ప్రస్తుతం ఉద్యోగావకాశాల్లో నైపుణ్యం ఉన్న యువతకు మంచి డిమాండ్ ఉంది. ఈ విషయంలో ప్రైవేటు సంస్థలు ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రపంచ స్థాయిలో ఉద్యోగాలు సాధించేలా శిక్షణ ఇచ్చేందుకు ఆలోచనలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## అక్కడ ఉన్నది జగన్ కాదు.. చంద్రబాబు

**బొత్సకు అమర్నాథ్‌రెడ్డి కౌంటర్**

అమరావతి: పారదర్శకత కోసం ముఖ్య మంత్రుల సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలన్న వైసీపీ నేత, మాజీమంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలను టీడీపీ ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి తిప్పికొట్టారు. కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనకు జగన్ ఏ విధంగా సాగిలపడ్డాడనే విషయాన్ని జనం ఇంకా మర్చిపోలేదన్నారు. 'ఆవేశపడకు బొత్సా.. అక్కడ ఉంది జగన్ కాదు, చంద్రబాబు.. మీ జగన్ అధికారంలోకి రాగానే, ఏ చర్చలు లేకుండా, అప్పనంగా హైదరాబాద్‌లోని ఏపీ భవనాలు కేసీఆర్ ప్రభుత్వానికి అప్పగించింది జనం మర్చిపోలేదు.. ఢిల్లీలో ఏపీ భవన్ ఇచ్చేస్తాం అని చెప్పిన మాటలు, బందర్ పోర్టులో వాటా ఇస్తాం అని చెప్పిన విషయంకూడా మర్చిపోలేదు.. తాళాలు పగలగొట్టి ఏపీ ఆయుష్ భవనాన్ని స్వాధీనం చేసుకుంటే నోరు మూసుకున్న విషయాన్నీ మర్చిపోలేదు.. పోలవరం నీళ్ళు తీసుకుని వెళ్తామన్న కేసీఆర్ మాటలూ మర్చిపోలేదు.. పోలవరం ఎత్తు తగ్గించమని జగన్‌కి చెప్పానని కేసీఆర్ చెప్పిందీ మర్చిపోలేదు.. కేసీఆర్ కాళ్ళ మీద విజయసాయిరెడ్డి పడిన విషయం మర్చిపోలేదు.. చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏపీ ప్రయోజనాల కోసమే పని చేస్తారు. సీనియర్ నేతగా రెండు తెలుగు రాష్ట్రాల బాగు కోసమే పని చేస్తారు.. మీ లాగా కేసులు కోసం, ఆస్తులు కాపాడుకోవలసిన పని ఆయనకు లేదు'.. అని అమర్నాథ్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు.

## అవినీతి కేసులో గుంతకల్లు రైల్వే డీఆర్ఎం అరెస్ట్

అనంతపురం: అవినీతి కేసులో గుంతకల్లు రైల్వే డీఆర్ఎం వినీత్ సింగ్‌ను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. గతిశక్తి పథకంలో భాగంగా రైల్వే లైన్ల అభివృద్ధికి జరుగుతున్న పనుల్లో గుత్తేదారుల నుంచి లంచం తీసుకుంటూ పలువురు అధికారులు పట్టుబడ్డారు. గుంతకల్లు డివిజన్లో రూ.500 కోట్లతో గతిశక్తి పథకంలో రైల్వే వంతెనల నిర్మాణం జరుగుతోంది.ఈపనులు చేస్తున్న గుత్తేదారుల నుంచి గుంతకల్లు రైల్వే ఫైనాన్స్ విభాగం అధికారులు భారీగా లంచం డిమాండ్ చేశారు. లంచంతోపాటు స్టార్ హోటళ్లలో విలాసవంతమైన గదులు,భారీ పార్టీలకు కాంట్రాక్టర్లతో ఖర్చుపెట్టిస్తూ బెదిరింపులకు దిగినట్టు ఆరోపణలు ఉన్నాయి.

అవినీతి అధికారుల వేధింపులు పెచ్చుమీరడంతో పీలేరుకు చెందిన గుత్తేదారు రమేష్‌రెడ్డితో పాటు జమ్మలమడుగుకు చెందిన మరో రైల్వే కాంట్రాక్టర్... సీబీఐ అధికారులను ఆశ్రయించారు. లంచం తీసుకుంటున్న రైల్వే అధికారులను సీబీఐ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. మూడు రోజుల పాటు గుంతకల్లు డీఆర్ఎం కార్యాలయంలోసోదాలు నిర్వహించిన అనంతరం డీఆర్ఎం వినీత్‌సింగ్, డీఎఫ్ఎం ప్రదీప్ బాబు, సీనియర్ డివిజనల్ ఇంజినీర్ అక్కిరెడ్డి, రైల్వే ఎస్ఈ బాలాజీలతోపాటు అకౌంట్ అసిస్టెంట్ లక్ష్మీపతిరాజులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్న వెంటనే వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి పిలిపించిన సీబీఐ అధికారులు.. వారి అరెస్టుకు గల కారణాలను వివరించారు. లంచం తీసుకున్న నిందితులకు గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి కర్నూలు సీబీఐ కోర్టులో హాజరు పర్చారు.

# వ్యర్థాల శాస్త్రీయ వినియోగంతో పారిశుద్ధ సమస్య దూరం

- గ్రామాల్లో వ్యర్థాల నిర్వహణపై నిపుణులతో వర్క్‌షాప్ నిర్వహించాలి
- చెత్త నుండి సంపద సృష్టించే మార్గాలు పెంపొందించాలి
- అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన
- సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ ప్రదర్శన పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి





అమరావతి(చైతన్యరథం): శాస్త్రీయ విధానాలను పాటించి పునర్వినియోగిస్తే వ్యర్థం నుంచి కూడా సరికొత్త సంపద సృష్టి చేయవచ్చునీ, ఘన, ద్రవ వ్యర్థాల విషయంలో సృజనాత్మకంగా ఆలోచించి దానిని పునర్వినియోగం చేస్తే పారిశుద్ధ్య సమస్యను అధిగమిచవచ్చని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అనుసరించాలిన విధానాలు, వాటి నుంచి ఎటువంటి ఉత్పత్తులు సాధించవచ్చు అనే అంశాలపై సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్(ఎస్.ఎల్.ఆర్.ఎం.) ప్రాజెక్ట్ డైరెక్టర్ అధ్వర్యంలో గార్బేజ్ టూ గోల్డ్ పేరుతో శనివారం ఒక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను పవన్‌కళ్యాణ్ ప్రారంభించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఎస్.ఎల్.ఆర్.ఎం. ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.శ్రీనివాసన్, ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పర్యావరణహితంగా వ్యర్థాల నిర్వహణకు చేపట్టాల్సిన విధానాలను శ్రీనివాసన్ తెలియచేశారు. చెట్ల నుంచే రాలే ఆకులను, కొమ్మలను, పొడి చెత్తను ఊడ్చిన తరవాత తగులపెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడుతోందన్నారు. తగుట బెట్టకుండా వాటిని కంపోస్టుగా మారిస్తే ఎరువుగా ఉపయోగపడుతుందన్నారు. ఈవిషయంలో స్థానిక సంస్థలు తగు చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంలో ఇబ్రహీంపట్నం సమీపంలోని జూపూడిలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలు, అనంతరం అక్కడ చేపట్టిన మొక్కల పెంపకాన్ని వివరించారు.వ్యర్థాలనిర్వహణ ద్వారా వచ్చే వర్మీ కాస్ట్‌కు మార్కెట్లో డిమాండ్ ఉందని దీనిపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు.భూమికి సేంద్రియ పదార్థాలు, పోషకాలు జోడించడంలో వర్మీ కాస్ట్ పాత్ర కీలకమని ప్రతిఒక్కరూ గుర్తిస్తున్నారన్నారు. రీ సైకిల్‌కు అవకాశంలేని వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించకుండా చూడాలని కోరారు.

### అందరి భాగస్వామ్యంతో వర్క్ షాప్

ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పందిస్తూ స్థానిక సంస్థలకు వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ ఒక సవాల్‌గా మారుతోందని, శాస్త్రీయ దృక్పథంతో ఘన, ద్రవవ్యర్థాలను నిర్వహించడంపై అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో అనుభవం ఉన్న నిపుణులతో ఒక వర్క్ షాప్ నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శికి దిశా నిర్దేశం చేశారు. ఈ వర్క్ షాపులో పంచాయతీరాజ్ ప్రతినిధుల తోపాటు, వివిధవర్గాల ప్రతినిధులు,స్వయం సహాయక సంఘాల ప్రతినిధులను భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ విధమైన వర్క్‌షాపులు నిర్వహించడం ద్వారా వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెరిగిచెత్త నుంచి సంపద సృష్టించేమార్గాలు పెరుగుతాయన్నారు. ఉపాధి అవకాశాలు వస్తాయని, పర్యావరణానికీ మేలు జరుగుతుందన్నారు.

# అసత్యాల సాక్షిలో తప్పుడు రాతలు

## చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తారన్న పీతల సుజాత

- పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లుగా నీలి పత్రిక రాతలు
- మాట తప్పడం, మడమ తిప్పటం జగన్ నైజం
- చంద్రబాబు మాట ఇస్తే కచ్చితంగా నెరవేరుస్తారు
- జగన్‌రెడ్డి మారకుంటే ప్రజలు మరింత ఛీ కొట్టడం ఖాయం



అమరావతి (చైతన్యరథం): పచ్చకామెర్లవాడికి లోక ంతా పచ్చగా కనిపించినట్లు సాక్షి పత్రిక జగన్‌రెడ్డి తీరు ఉందని టీడీపీ సీనియర్ నాయకురాలు, మాజీ మంత్రి పీతల సుజాత మండిపడ్డారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి... అరా చకాలు, హత్యాచారాలు, గంజాయి, డ్రగ్స్‌కు ఏపీని కేరాఫ్‌గా మార్చి.. నేడు కూటమి అధికారం చేపట్టి నెల కూడా గడవకముందే అప్పుడే హామీలన్నీ అమలు చేయాలంటూ పెడబొబ్బలు పెట్టడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆమె శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మాట తప్పడం, మడమ తిప్పడం జగన్ రెడ్డి అలవాటన్నారు. మా నాయకుడు చంద్రబాబు మాట ఇస్తే తప్పరు. కచ్చితంగా ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తాం. ం

హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ప్రజలు ఛీ కొట్టినా జగన్‌కు బుద్ధి రాకపోవడం శోచనీయం. సీఎం గా చంద్రబాబు బాధ్యతలు తీసుకొని నెలకూడా కాకుండానే సాక్షి పత్రికలో తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు. వైసీపీ, సాక్షి దిగజారుడు తనానికి నిదర్శనం ఇది.వైసీపీ పాలనలో అన్ని విధాలుగా ప్రజలు ఇబ్బంది పడ్డారు.

ప్రజలకు వైసీపీ కల్పించిన ఇబ్బందులను చంద్రబాబు తొలగిస్తున్నారు. ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే ఐదు సంతకాలు పెట్టారు. దాదాపు 65లక్షల మందికి పింఛన్ల రూపంలో రూ.4,408 కోట్లు అట్టహాసంగా రికార్డు స్థాయిలో సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేశారు. పెంచిన వెయ్యితో కలిపి రూ.7000 పింఛన్ ఇంటి వద్దే అందించారు. ఇవి మీ కంటికి కనిపంచడంలేదా? వాలంటీర్లు లేకుంటే పింఛన్ల పంపిణీ చేయలేని మీరు, పింఛన్ల పేరుతో ఎండల్లో తిప్పించి, 60 మంది అవ్వ తాతలను చంపిన మీరు తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటని సుజాత మండిపడ్డారు.

### భ్రమల నుండి బయటకు రావాలి

ప్రజలకు మంచి చేయాలనే చిత్తశుద్ధి మీకు లేదు. సూపర్ సిక్స్ పథకాలు అమలుచేస్తామని చెప్పాం. కచ్చితంగా అమలు చేస్తాం. సాక్షిలో రాసిన ఆడబిడ్డ నిధిని కూడా అందిస్తాం. ఆడబిడ్డ నిధి నియమ, నిబంధనల మేరకు అర్హులైనవారందరికీ అందిస్తాం.

2019కి ముం దు అమ్మఒడి కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎప్పుడు అమలుచేశారు? ఎంత మందికి ఇచ్చారు? అందులో స్కూల్ నిర్వహణ అంటూ కోతలు పెట్టి పిల్లలను మోసం చేశారు. అదికూడా అధికారం చేపట్టిన సంవత్సరం తరువాత అమ్మఒడిని అమలు చేశారు.

పత్రిక, టీవీ ఉందని తప్పుడు రాతలు రాస్తే ప్రజలు నమ్ముతారనుకోవద్దు. ఇకనైనా జగన్ భ్రమల నుండి బయటకు రావాలి. ఆకాశం మీద ఉమ్మివేస్తే తిరిగి మీ మీదే పడుతుందనే విషయం గుర్తు పెట్టుకోవాలని సుజాత హితవు పలికారు.

### అసమర్థ పాలనతో అప్పుల ఊబిలో రాష్ట్రం

అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టా రు.వివిధ చెల్లింపులకు దాదాపు రూ.2లక్షల కోట్ల బకా యిల పెట్టారు అవి ఎవరు తీర్చాలి? మీరు దోచుకుని పోయారు. మీరు తిన్న సొమ్ములకు కూటమి భాద్యత వహించాలా? అభివృద్ధికి సంక్షేమానికి తేడా తెలియ కుండా మాట్లాడుతున్నారు. చంద్రబాబును, కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు మీకులేదు.ఆసరా పేరుతో మహిళలకు అన్యాయం చేశారు.చేయూత పేరుతో చేతి వాటం చూపించారు. వంద హామీలు ఇచ్చి 80హామీలు అమలు చేయలేదు. అందుకే మిమ్మల్ని ప్రజలు తిరస్క రించారు. గతంలో వచ్చిన 151 సీట్లలో మధ్యలో ఉన్న ఐదును తీసేసి 11చేశారు. ఈసారి ఉన్న పదకొండులో ఒకటి లేపేస్తారని సుజాత ఎద్దేవా చేశారు.

### మరింతగా ఛీ కొడతారు

వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. అరాచకాలు, హత్యలు, గంజాయి, మాదక ద్రవ్యాలకు రాష్ట్రాన్ని కేరాఫ్‌గా మార్చారు. వైసీపీ పాలన లో 30వేల మంది అమ్మాయిలు మిస్ అయ్యారు. ఆ కుటుంబాల బాధ ఎవరు తీరుస్తారు. ఆ కుటుంబాలను ఎప్పుడైనా పట్టించుకున్నారా?చంద్రన్న అంటే ఒక ధైర్యం, చంద్రన్న అంటే మహిళలకు ఒక భరోసా.. చంద్ర బాబు మాట ఇచ్చారంటే నిలబెట్టుకుంటారు. చంద్రన్న మహిళా పక్షపాతి.మహిళల కోసం చంద్రబాబు ఏదైనా చేస్తారన్న నమ్మకంతోనే చంద్రబాబుకు ప్రజలు అఖండ విజయం కట్టబెట్టారు. అదృశ్యం అయిన అమ్మాయిల ఆచూకీ కనుక్కునివారి కుటంబాల దగ్గరకు చేర్చేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రజల భూములను కొట్టేసేందుకు మీరు తెచ్చిన ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు రద్దు చేశాం. పేదల కడుపు నింపేందుకు అన్న క్యాంటీ న్లు తిరిగి తెరుస్తున్నాం. జగన్‌రెడ్డి ధైర్యంగా ప్రజలను కలవలేదు. ప్రజల్లోకి వెళ్లాలంటే జగన్‌రెడ్డికి పర దాలు కావాలి. మాచర్లలో అరాచకం సృష్టించి, ప్రజల ను నానా రకాలుగా హింసించి, ఎన్నికల్లో విధ్వంసం సృష్టించి కటకటాల్లోకి వెళ్లిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించి అతడు మంచివాడని జగన్ చెబుతున్నా డు. దీంతో జగన్ ఎలాంటి వాడో ప్రజలకు అర్థం అయింది.ఇకనైనా జగన్‌రెడ్డి మారాలి. లేదంటే ప్రజలు మరింతగా ఛీకొట్టడం ఖాయం.మా నాయకుడు చంద్ర బాబు తప్పులు ఉపేక్షించరు. ప్రజలకు ఎక్కడ కష్టం కలిగినా, నష్టం జరిగినా ఒప్పుకోరు. డీఎస్సీ నోటిఫికే షన్‌తో లోకేష్ టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నారు. చరిత్ర చూస్తే చంద్రబాబు పాలనలోనే ఎక్కువ టీచర్ పోస్టులు భర్తీ చేశారు. అత్యధిక టీచర్ పోస్టులు ఇచ్చిన ఘనత ఆయనదే. వైసీపీ పాలనలో విద్యావ్యవస్థను సర్వనాశ నం చేశారు. టెట్‌లో క్వాలిఫై కానివారికోసం మరో సారి పరీక్ష నిర్వహించేందు చర్యలు చేపట్టినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. అభ్యర్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సుజాత సూచించారు.

## బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

- టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో 38వ వర్ధంతి కార్యక్రమం
- పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు



మంగళగిరి (చైతన్యరథం): అణగారిన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని గుంటూరు పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు అన్నారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో బాబూ జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి కార్యక్రమంను మంగళగిరి పట్టణ, రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొత్త బస్టాండ్ సెంటర్‌లో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆశయ సాధనకై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఎర్రగుంట్ల భాగ్యారావులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేశారని, వివక్షను, అణచివేతను జయించిన యోధుడు అని కొనియాడారు. 33 సంవత్సరాలకే కేంద్ర మంత్రి వర్గంలో ప్రవేశించిన తొలి వ్యక్తి అని, 30 సంవత్సరములు కేంద్ర మంత్రిగా, 40 సంవత్సరములు పార్లమెంటు సభ్యునిగా కొనసాగిన ఘనత జగ్జీవన్‌రామ్‌కు దక్కుతుందన్నారు. సమాజం బాబు జగ్జీవన్‌రామ్‌ను ఇప్పటికీ గుర్తు పెట్టుకుందంటే ఆయన సేవలే కారణమని అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వడంతో పాటు ఆయన స్మృతివనం నిర్మించాలి కోరారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.



నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## తొలి ఏకాదశి తిరునాళ్లు అత్యంత వైభవంగా జరపాలి

- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

- పండుగ రియల్ ఎస్టేట్ వెంచర్లో కాదు.. ఊరిలో జరుగుతుంది
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి
- మొహరం, తొలి ఏకాదశి ఒకే రోజు రావడం విశేషం



వినుకొండ (చైతన్యరథం): "కొండ"తొలి ఏకాదశి పండుగ ఈ ఏడాది అత్యంత వైభవంగా జరిపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశించారు. ఈనెల 17వ వినుకొండ పట్టణంలో జరిగే తొలి ఏకాదశి తిరునాళ్ల ఏర్పాట్లపై శనివారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు ఎమ్మెల్యే అధికారుల, స్వచ్ఛంద సంస్థలు, పుర ప్రముఖులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినుకొండ ప్రాంత ప్రజలు తొలి ఏకాదశి పండుగ జరుపుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. తిరునాళ్లలో ఆకతాయిల అల్లర్లను అరికట్టాలని పుర ప్రముఖులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనితో స్పందించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న వినుకొండ కొండ పండుగ తొలి ఏకాదశి భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. వినకొండలో తొలి ఏకాదశి తిరుణాలను కులమతాలకు అతీతంగా జరుగుతుందన్నారు. తిరుణాలలో ఆకుతాయి అల్లర్లను అరికట్టేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ఘాట్ రోడ్డు నిర్మాణానికి టీడీపీ హయాంలో తాను ఒక కమిటీని వేసి హిమాలయ గురువులుచే ఘాట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయడం జరిగింది. కరెంటు, పారిశుధ్యం, ఘాట్రోడ్లో భారీ గ్రేట్లు, ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఘాట్ రోడ్డు నిర్మాణానికి మొట్టమొదట టీడీపీ హయాంలో తాను హిమాలయ గురూజీ శంకుస్థాపన చేశామన్నారు. కొండపై అన్నదానం, తాగునీరు, అన్నదాన ప్రసాదాలు చేసే స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు... ఈ ఏడాది కూడా అలాగే చేయాలని కోరారు. నాడు ఘాట్ రోడ్డు నిర్మాణానికి 7.30 కోట్లు నిధులను కేటాయించి ఘాట్ రోడ్ నిర్మాణ కమిటీ సభ్యులతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని తానే చేస్తున్నానంటూ బీరాలు పలికి ప్రజలను ఈ విధంగా మోసం చేశారని అన్నారు. హిమాలయ గురూజీ చేపట్టే అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని, కొండపై ఆయనకు అనువైన ప్రాంతాన్ని ఎండోమెంట్, రెవిన్యూ, పోలీసులను భక్తులకు తగిన ఏర్పాటు చేయాలన్నారు. ఏడాది మెట్ల వద్ద ఉన్న వరసిద్ధి వినాయకుని భక్తులు దర్శించుకుని, చిన్న కొండపై వెళ్లి మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. గతంలో మాదిరి సాంస్కృతిక కార్యక్రమాలు పట్టణంలోని జరుగుతాయని ట్రాఫిక్‌కి ఎటువంటి అంతరాయం లేకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణంలో ఆకతాయిలు పెరిగారని, పోలీస్ అంటే భయం లేకుండా వ్యవహరిస్తున్నారని, అటువంటి వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, తిరుణాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. శివశక్తి ఫౌండేషన్ నుండి కూడా చిన్న కొండ, పై కొండపై త్రాగునీరు స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే వినుకొండ తొలిఏకాదశి పండుగ తిరునాళ్లను సమర్థవంతంగా పనిచేసే విజయం సాధించాలని కోరారు. మొహరం, తొలి ఏకాదశి పండుగ ఈ నెల 17వ తేదీన ఒకేరోజు రావడం ఎంతో విశేషమని, ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టు తిట్టమైన ఏర్పాటు చేసి, ప్రజలకు భద్రత కల్పించాలని సూచించారు. పట్టణంలోని మున్సిపల్ అధికారులతో పాటు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది స్వచ్ఛంద సంస్థలను, పుర ప్రముఖులను కలుపుకొని తొలి ఏకాదశి పండుగను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వైసీపీ నాయకుల దౌర్జన్యాలను అడ్డుకుంటా

- టీడీపీ మాజీ ఎమ్మెల్యే మోహ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు తూర్పు నియోజకవర్గంలో భావాజీనగర్ 4వ లైన్ వద్ద గల భావాజీ మఠం వారి మాన్యం భూములలో గత 30-40 సంవత్సరాల నుండి ఇళ్ళు నిర్మించుకుని జీవిస్తున్న వారిపై వైసీపీ నాయకులు దౌర్జన్యం చేస్తున్నారని, పేదలను ఇబ్బంది పెడితే ఊరుకోను, ఖబడ్దార్ అంటూ ఎమ్మెల్యే నసీర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఇక్కడ ఇళ్ళు కట్టుకోవాలనుకున్నా, కరెంట్ కనెక్షన్ ఇవ్వాలన్న వారి అనుమతి కావాలని బెదిరిస్తున్నారని, ఇటువంటి వాటిని ఉక్కుపాదంతో అణిచివేస్తానని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. స్థానిక పోలీస్, రెవిన్యూ అధికారులను సంబంధిత స్థలం వద్దకు పిలిపించి, స్థానికంగా నివసిస్తున్న వారి పట్ల వైసీపీ నాయకులు కట్ట వెంకటేశ్వర్లు ఇతరులు దౌర్జన్యం చేసినట్లయితే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. అక్కడ నివసిస్తున్న ప్రజలకు ధైర్యాన్నిస్తూ, వారితో మమేకమై, వారికి ఏ అవసరం వచ్చినా తనని సంప్రదించాలని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. తమకు ఇబ్బందిగా ఉందని ఒక్క ఫోన్ కాల్ చేస్తే వెంటనే తమ ప్రాంతానికి వచ్చి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే నసీర్ కి భావాజీ నగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్

- జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పరిష్కరించుకొని జగ్గయ్యపేట పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి స్థానిక పార్టీ నేతలతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించిన టీడీపీ జాతీయ కోశాధికారి, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ... బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అన్ని విధాలుగా అమలు చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు. ముప్పైమూడేళ్ళకు పైగా కేంద్ర కేబినెట్ మంత్రిగా, దేశ ఉప ప్రధానమంత్రిగా జగ్జీవన్‌రామ్ తీసుకున్న అసంఖ్యాక నిర్ణయాలు దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డాయని అన్నారు. బ్రిటిష్ వలసవాద సంకెళ్ళు తెంపి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని, సామాజిక సమానత్వం నిర్మించాలని జగ్జీవన్‌రామ్ విద్యార్థి దశలోనే సంకల్పించుకున్నారని తెలిపారు. మూఢనమ్మకాలు, సామాజిక వివక్ష, అసమానతలు లేని స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ నిర్మాణం జగ్జీవన్‌రామ్ దార్శనికతలో రూపుదిద్దుకుంది అన్నారు. స్ఫూర్తిదాత, ఆదర్శనీయుడు, అణగారిన వర్గాల హక్కుల మహానాయకుడు బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా ఉండాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల పేరిట రాష్ట్రంలో భారీ కుంభకోణం

*ఇళ్ళ స్థలాలు పేరు చెప్పి జగన్ రూ.11 వేల కోట్లు దోచుకున్నారు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి*

చిలకలూరిపేట (చైతన్యరథం): తాము ఎంతోకాలంగా చెబుతున్నట్లు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో జగనన్న కాలనీల పేరిట భారీ కుంభకోణం జరిగిందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మొన్న తన సొంత నియోజకవర్గం చిలకలూరిపేట, నిన్న మాజీ ముఖ్యమంత్రి సొంత జిల్లా, సొంత నియోజకవర్గం పులివెందులలో వెలుగుచూసిన అక్రమాలు అవినీతికొండలో చిన్నభాగం మాత్రమేనని నిప్పులు చెరిగారు. పేదలకు, పెత్తందార్లకు మధ్యపోరాటం అంటూ పేదల ఇళ్ల పేరిటనే వేల కోట్లు మేసేసిన ఘరానాదొంగ జగన్ అని ధ్వజమెత్తారు. అయిదేళ్ల హయాంలో పేదలకు ఇళ్ళస్థలాలు పేరు చెప్పి జగన్... 11వేల కోట్లుకు పైగా ఖర్చు చేశారని, అందులో సింహభాగం వైసీపీ నేతల జేబుల్లోకి వెళ్లాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో వెలుగుచూస్తున్న అక్రమాలపై శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు ప్రత్తిపాటి పుల్లారావు. తమ నియోజకవర్గంలోని పసుమర్రు అనే చిన్న గ్రామంలోనే జగనన్న కాలనీల పేరిట సేకరించిన భూముల్లో కొట్టేసిన కమీషన్ రూ.1.16కోట్లను రైతుల ఫిర్యాదుతో అవినీతిమంత్రి తిరిగి చెల్లించారని, గుదేవారిపాలెంలో అలానే కోటికి పైగా వసూలు చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఊరిలో వైసీపీ నేతలు, అప్పటి ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ పెద్దలు పెద్దఎత్తున డబ్బులు దండుకున్నారన్నారు. అవన్నీ తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లోనే జరిగాయని కింది నుంచి పైవరకు తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు పంచుకుని పేదల ఉసురుపోసుకున్నారని మండిపడ్డారు. ఏ ఊరిలో ఎక్కడ జగనన్న కాలనీలు ఇవ్వాలో ముందు నిర్ణయించుకుని, ఆ విషయం స్థానిక రైతులకు చెప్పకుండా కారుచౌకగా బినామీల పేరిట భూములు కొనేసి, తిరిగి అవే భూములు ప్రభుత్వానికి మార్కెట్ రేట్లకు అమ్మి సొమ్ము చేసుకున్న ప్రబుద్ధులు వైసీపీ దొంగలని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదో ఇన్‌సైడర్ ట్రేడింగ్ స్థాయిలో చేశారని, వాటన్నింటిపైనా సమగ్ర దర్యాప్తు చేయించాలని కూడా ముఖ్యమంత్రిని కోరతామన్నారు. ప్రస్తుతం తమ ఎమ్మెల్సీ ఫిర్యాదుతో ముఖ్యమంత్రి చంద్రబాబు పులివెందులలో విచారణకు ఆదేశించారని, అదే రీతిలో రాష్ట్రం మొత్తం జగనన్న కాలనీల పేరిట దోచుకున్న వారి లెక్కలు తేల్చాలన్నారు. జగన్ ప్రభుత్వం జగనన్న లే అవుట్‌ల కోసం కొనుగోలు చేసిన భూముల్లో ప్రతి ఎకరానికి 30 నుంచి 60లక్షల వరకు వాళ్ల జేబుల్లో వేసుకున్నట్లు అనుమానాలున్నాయి, అవేగాక కాలనీల పేరు చెప్పి తమ సొంత స్థలాలు, పొలాలు పక్కన నుంచి రోడ్లు వేయించుకుని మరోరూపంలోనూ లబ్ధిపొందారని, ఆ పాపాలన్నీ కడిగేయాల్సిన సమయం అసన్నమైందని ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు.

